మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :137 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 14-10-2024 పేజీలు :4 వెల : 2రూ

# రుణమాఫీకి మరో డెడ్‌లైన్..



**నమస్తే హైదరాబాద్ :** డిసెంబర్ 9.. కాంగ్రెస్ పార్టీకి బాగా కలిసొచ్చే సెంటిమెంట్. తెలంగాణ కాంగ్రెస్ లీడర్లకైతే ఈ డేట్‌తో ఎటాచ్‌మెంట్ మరీ ఎక్కువ. మేడమ్ సోనియాగాంధీ పుట్టినరోజు. పైగా.. రేవంత్ రెడ్డి సర్కారు కొలువు దీరిన రోజు. ప్రభుత్వంలోకొచ్చాక మరోసారి డిసెంబర్9 సెంటిమెంట్‌ను సాలిడ్‌గా టేస్ట్ చెయ్యబోతోంది కాంగ్రెస్ పార్టీ. రైతు రుణమాఫీ అరకొరగా జరిగిందన్న ఆరోపణల్ని గట్టిగా తిప్పికొట్టాలని భావించి.. దానికి డిసెంబర్9నే ముహూర్తంగా పెట్టుకుంది రేవంత్ సర్కార్. రైతు ఓటుబ్యాంకు చేజారకుండా జాగ్రత్తపడుతోంది.రైతు రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని, డిసెంబర్ 9 లోగా మిగతా వారందరికీ మాఫీని వర్తింపజేస్తామని పదేపదే చెబుతూ వస్తోంది రేవంత్ ప్రభుత్వం. ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో పవర్‌ప్లాంట్ ప్రారంభోత్సవానికి వెళ్లిన మంత్రులు.. సందర్భం కాకపోయినా.. రైతుపాటనే గట్టిగా పాడారు. వ్యవసాయరంగానికి బడ్జెట్‌లో 73 వేల కోట్లు కేటాయించిన ఏకైక రాష్ట్రం తెలంగాణాయేనని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు రుణమాఫీ అమలు చేసిన ఘనత తమదేనన్నారు. 18 వేల కోట్లు 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేసింది మేమే అని గర్వంగా చెప్పుకున్నారు. ఇక్కడితోనే ఆగలేదు. రుణమాఫీలో సాంకేతిక లోపాల్ని సరిచేసి.. త్వరలో లబ్దిదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని మాటిచ్చారు భట్టి.

అదే వేదికపై మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా.. ఇదే మాటకు కోరస్ ఇచ్చారు. మేం రైతు పక్షపాతులం.. అంటూ అన్నదాతల్ని ప్రసన్నం చేసుకోబోయారు. అటు.. సిఎం రేవంత్ రెడ్డిని విప్లవనాయకుడితో పోల్చి మరో అడుగు ముందుకేశారు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం రేవంత్‌రెడ్డి ఇందిరాగాంధీలా కృషి చేస్తున్నారని పొగడ్తలతో ముంచెత్తారు. రుణమాఫీపై రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే సత్తా రేవంత్‌రెడ్డికి ఉందని చెప్పారు మల్లు.

ఏదైతేనేం.. ఈసారి డిసెంబర్9ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోవాలనే పట్టుదలతో ఉంది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ. రుణమాఫీ ఒక్కటే కాదు.. భవిష్యత్తులో రైతుల పంట బీమా కూడా ప్రభుత్వమే కడుతుందని మాటిస్తున్నారు మంత్రులు. ఈ విధంగా.. యావత్ తెలంగాణ రైతాంగం తమవైపే.. అని శత్రుపార్టీలకు పరోక్షంగా హెచ్చరిక జారీ చేస్తోంది రేవంత్ సర్కార్..

# అలయ్ బలయ్‌లో కాంగ్రెస్, బీజేపీ నేతల పరస్పర కౌంటర్లు



**నమస్తే హైదరాబాద్ :** ప్రతిసారి నిర్వహించినట్టుగానే.. ఈసారి కూడా దసరా తర్వాతి రోజున హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీల నేతలకు ఒకే వేదిక మీదికు తీసుకొచ్చే ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని హర్యానా గవర్నర్ దత్తాత్రేయ.. 19 ఏళ్లుగా దిగ్విజయంగా నిర్వహిస్తూ వస్తోంది. అయితే.. గతంలో దత్తాత్రేయనే స్వయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా.. కొన్నేళ్లుగా ఆయన కుమార్తె విజయలక్ష్మి ఈ అలయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈసారి నిర్వహించిన అలయ్ బలాయ్ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరవగా.. సీపీఐ నారాయణ బైకాట్ చేశారు.అయితే.. ఈ కార్యక్రమంలో బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విమర్శల విషయంలో ఒకరిపై ఒకరు.. స్టేజిపైనే కౌంటర్లు వేసుకున్నారు. ముఖ్యంగా.. ఈ అలయ్ బలయ్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రాజకీయ నాయకులు చేస్తున్న విమర్శలు హద్దుమీరుతున్నాయని గుర్తు చేసిన కిషన్ రెడ్డి.. నాయకుల ప్రసంగాల్లో, భాషలో మార్పు రావాలని ఆకాంక్షించారు. విమర్శించుకుందాం కానీ.. ప్రజలు అసహ్యించుకునేలా మాట్లాడకండి అంటూ కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు ఘర్షణ పడొచ్చు కానీ.. ఎన్నికలయ్యాక ప్రజల శ్రేయస్సే ముఖ్యమని హితవు పలికారు. పార్టీలు విమర్శించుకుంటున్న విధానాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. పరోక్షంగా కాంగ్రెస్ నాయకులపై కౌంటర్లు వేశారు. అయితే.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఇన్ డైరెక్టుగా కౌంటర్ వేశాడు. రాజకీయాల్లో భాష ముఖ్యమని.. వేరేవాళ్లకు ఇబ్బంది కలగకుండా ఉండాలన్నది నిజమేనని పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. అయితే.. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడకుండా స్వీయ నియంత్రణ అవసరమంటూ కౌంటర్ వేశారు. తెలంగాణలో మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా మాట్లాడేలా దత్తాత్రేయ చొరవ చూపాలని కోరారు మంత్రి పొన్నం ప్రభాకర్.

# మరో వివాదంలో ఇరుక్కున్న మంత్రి కొండా సురేఖ..



**నమస్తే హైదరాబాద్ :** టాలీవుడ్ అగ్రనటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై, హీరోయిన్ సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ తీవ్రమైన ఆరోపణలు చేయటం.. అటు రాజకీయాల్లో ఇటు టాలీవుడ్‌లో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. కాగా.. ఆ వివాదం నడుస్తున్న క్రమంలోనే ఇప్పుడు మరో వివాదంలో చిక్కుకున్నారు మంత్రి కొండా సురేఖ. ఫ్లెక్సీల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఫొటో వేయలేదంటూ ఆయన వర్గీయులకు మంత్రి కొండా సురేఖ వర్గీయులకు మధ్య తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలివానలా మారింది. దసరా పండుగను పురస్కరించుకొని ధర్మారంలో మంత్రి కొండా సురేఖ వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ఎమ్మెల్యే రేవూరి ఫొటో లేదంటూ.. ఆయన వర్గీయులు వాటిని చింపేయటంతో.. కొండా సురేఖ అనుచరులు వారిపై దాడికి తెగబడ్డారు. దీంతో.. ఇరువర్గాల మధ్య వివాదం చెలరేగింది.అయితే.. తమపై దాడి చేశారంటూ రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. గీసుకొండ పోలీసులు మంత్రి కొండా సురేఖకు సంబంధించిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన ముగ్గురిని విడిచిపెట్టాలంటూ మంత్రి అనుచరులు ఆదివారం (అక్టోబర్ 13న) ధర్మారం వద్ద వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే రేవూరి అక్రమంగా కేసులు పెట్టించి తమను వేధిస్తున్నారంటూ మంత్రి వర్గీయులు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ.. నేరుగా గీసుగొండ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పంచాయితీ పెట్టారు. కార్యకర్తల వివాదంపై సీఐని అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంత్రి కొండా సురేఖ పోలీస్ స్టేషన్‌కు వచ్చారని తెలుసుకున్న ఆమె అనుచరులు భారీగా చేరుకోవటంతో.. అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# గతిశక్తి అనుభూతి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ప్రధాని మోదీ




**నమస్తే హైదరాబాద్ :** భారత్ మండపంలో నిర్మించిన ప్రధానమంత్రి గతిశక్తి అనుభూతి కేంద్రాన్ని ప్రధాని మోదీ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రధాన మంత్రి గతి శక్తి ప్రారంభించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన జరిగింది. గతి శక్తి ద్వారా జరుగుతున్న పనులు, అక్కడి నుంచి జరుగుతోన్న కార్యచరణ, దేశవ్యాప్తంగా పథకాల ప్రణాళికలు, కార్యక్రమాలు నిర్వహించడంలో సాధించిన పురోగతిని ప్రధాన మంత్రి ప్రశంసించారు. అభివృద్ధి చెందిన భారతదేశ కలను సాకారం చేయడంలో భాగంగా%ొ% వివిధ రంగాల్లో దీనిని అడాప్ట్ చేయడం అభినందనీయమన్నారు. గతిశక్తి%ొ% దేశంలోని రైల్వే, రోడ్లు, జలమార్గాలు, ఓడరేవులు, విమానాశ్రయాలు, లాజిస్టిక్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి వాటి అభివృద్ధిలో కీ రోల్ పోషిస్తోందన్నారు. ప్రధాన మంత్రి గతిశక్తి పోర్టల్‌లో స్కూల్స్ మ్యాప్ చేశామని, తద్వారా సమీపంలోని ఇతర పాఠశాలలను భౌగోళిక సమాచారం ఆధారంగా గుర్తించవచ్చని, తద్వారా సమీపంలోని ఇతర పాఠశాలలను కూడా అనుసంధానించవచ్చని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడానికి ప్రధాన మంత్రి గతిశక్తి ఫ్రేమ్‌వర్క్‌ను వివిధ అంతర్జాతీయ ఫోరమ్‌లలో ప్రదర్శించినట్లు చెప్పారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకల వంటి దేశాలతో దీని ద్వారా జ్ఞానాన్ని పంచుకోవడంపై అవగాహన 2లో

# బీఆర్ఎస్ శ్రేణులకు ఉత్సాహం పెంచే వార్త..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. దొరికిన ప్రతివేదికను సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీపై దుమ్మెత్తిపోసేందుకు వందకు వందశాతం ఉపయోగించుకుంటున్నారు. రేవంత్ రెడ్డి చేసే విమర్శలను.. కేవలం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు మాత్రమే తిప్పికొడుతుంటడగా... గులాబీ బాస్ కేసీఆర్ మాత్రం సైలెంటుగానే ఉంటున్నారు. అన్ని నియోజకవర్గాల నేతలతో ఫామ్ హౌస్‌లో సమావేశమవుతూ.. వారికి ధైర్యం నూరిపోస్తున్నారు తప్ప ప్రజల్లోకి వచ్చి రేవంత్ రెడ్డి విమర్శలకు ఘాటుగా సమాధానం చెప్పట్లేదు. దీంతో.. అటు బీఆర్ఎస్ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు కాస్త నిరాశలోనే ఉన్నారు. అయితే... బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం పెంచే వార్త ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. త్వరలోనే కేసీఆర్ రంగంలోకి దిగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈసారి పక్కా వ్యూహంతోనే ఫీల్డ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నట్టు సమాచారం. అందుకు ముహూర్తం కూడా ఫిక్స్ చేసుకున్నారట. 2లో

# జీహెచ్ఎంసీ మేయర్ మీద కేసు నమోదు



**నమస్తే హైదరాబాద్ :** జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిపై కేసు నమోదైంది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో గురువారం (అక్టోబర్ 10న) రోజున జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో.. సమయం దాటిన తర్వాత కూడా పెద్ద ఎత్తున డీజే సౌండ్స్ పెట్టుకుని.. నృత్యాలు చేయటంపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. మేయర్ విజయలక్ష్మితో పాటు ఈవెంట్ నిర్వాహకుడు, డీజే సౌండ్స్ నిర్వాహకుడిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. సద్దుల బతుకమ్మ వేడుకల సమయంలో.. డీజేలు పెట్టటం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. అయితే.. ఇప్పటికే హైదరాబాద్‌లో డీజేలను 2లో

# విద్యార్థి ఉద్యమ వీర కిశోరాలు కామ్రేడ్ యానాల నేఫాల్ రెడ్డి, దిండిగల్ లింగయ్యలకు విప్లవ జోహార్లు- మందరి డేవిడ్ కుమార్



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 13) ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపట కాశయ్య అధ్యక్షతన ఆదివారం కామ్రేడ్ యానాల నేపాల్ రెడ్డి డి.లింగయ్య ల 44వ వర్ధంతి సందర్భంగా డి. కొత్తపల్లి స్టేజి వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మ%శీ%దరి డేవిడ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా ఆవిష్కరణ చేశారు . అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ యానాల చంద్రారెడ్డి-లక్ష్మమ్మ ల రెండవ సంతానముగా కామ్రేడ్ నేఫాల్ రెడ్డి జన్మించారు.తన తండ్రి చంద్రారెడ్డి పోరాట వారసత్వాన్ని అందిపుచ్చుకొని చిన్న తనం నుండే విప్లవ రాజకీయాల వెలుగులో కొనసాగినాడు. తన విద్యాభ్యాసం పర్సాయిపల్లి,జాజిరెడ్డి గూడెం, సూర్యాపేటలో కొనసాగింది.10 వ తరగతి వరకు చదువుకున్నాడు.1978 లో చిట్యాలలో భారత్-చైనా మిత్ర మండలి సభకు వివిధ విప్లవ పార్టీల నాయకులు హాజరు కావడం జరిగింది.ఈ సభలో తన తండ్రి కామ్రేడ్ యానాల చంద్రారెడ్డి తో పాటు నేఫాల్ రెడ్డి , డి .లింగయ్య లు కూడా పాల్గొన్నారు. కామ్రేడ్ డి.లింగయ్య సూర్యాపేట లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు.తన సొంత ఊరు దిండిగల్.చివరకు ఊరి పేరు ఇంటి పేరుగా మారి దిండిగల్ లింగయ్య అయ్యినాడు.విద్యార్థి దశలో ఉన్న కామ్రేడ్ లింగయ్య, నేపాల్ రెడ్డి లు కలిసి సూర్యాపేట లో స్కూల్స్,కాలేజీల్లో విద్యార్థి సంఘం కమిటీలు వేసేవారు.పార్టీ పిలుపులు అమలు చేయడంలో ముందుండేవారు.చారు మజుందార్ వర్ధంతి సభ,విద్యార్థి సంఘం జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించారు.ఇద్దరూ కామ్రేడ్స్ అనతికాలంలోనే విద్యార్థి సంఘం నాయకులుగా,విప్లవ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుగా మంచి పేరును సంపాదించుకున్నారు.

నల్గొండలో కామ్రేడ్ శర్మ, మరో కామ్రేడ్ బూటకపు ఎన్ కౌంటర్ పేరిట హత్యగావించ బడినారు. ఈ సందర్భంగా సూర్యాపేటలో ఒక సమావేశం నిర్వహించబడుతుంది.ఆ సమావేశం మరుసటి రోజు సూర్యాపేట టౌన్లో అరెస్టు కాబడిన కామ్రేడ్ నేఫాల్ రెడ్డి,లింగయ్యలు జమ్మిగడ్డ సమీపంలో ఒక బావిదగ్గర 13 - 10 - 1980 రోజున ఎన్కౌంటర్ పేరిట హత్య గావించబడ్డారు. పుట్టినూరు,కన్న తల్లిదండ్రులను వదిలి పూర్తికాలం కార్యకర్తగా బయలుదేరిన నాటి నుండి వారిద్దరు కామ్రేడ్స్ ఇంటి ముఖం చూసింది లేదు.నమ్మిన సిద్ధాంతం కొరకు కడవరకు సాగిన కామ్రేడ్ నేఫాల్ రెడ్డి,లింగయ్య తదితర అమరుల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదామని అమరవీరులకు జోహార్లు అమరుల ఆశయ సాధనకై ప్రతిన బూనుదాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి నాగయ్య, ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, అరుణోదయ జిల్లా నాయకులు తడకమళ్ల సంజీవ,యనాల సుధాకర్ రెడ్డి, సంపేట కృష్ణమూర్తి, భయం లింగయ్య, హేమలత,పెరమళ్ళ సత్తయ్య, దందొలు ధనంజయ్య,కాసం వీరయ్య , కళింగ రెడ్డి, నాతి ఉప్పలయ్య, పడిశాల సోమలింగం, కడారి సైదులు, పదర్ల సోమన్న, గాడుదుల శ్రీను,కొండ నాగరాజు ఎలమక%శీ%టి రమేష్, ,ఏషాబోయిన లింగయ్య, ఏనుగుల లింగస్వామి, దిగోజు వీరచారి ,నాతి బాలరాజు, పడిశాల సంజవ్,గంగరాజు,రాకేష్, గగ్గుల బద్రి, భయం వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# బెజగం సోమయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బెజగం కొమరయ్య తండ్రి బెజగం సోమయ్య అనారోగ్యంతో మృతి చెందారు ఆదివారం విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బెజగం సోమయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

# మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన బైరు రాములు గౌడ్



పోచారం అక్టోబర్ 13 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప్ సింగారం లో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డిని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బైరు రాములు గౌడ్ (మాజీ సర్పంచ్ చౌదరిగుడా). బైరు రాములు గౌడ్ మాట్లాడుతూ దసరా పండుగకు మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ జడ్పిటిసి ని కలవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ బైరు లక్ష్మణ్ గౌడ్, నాయకులు శ్రీరాములు, దశరథ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 13) మండల పరిధిలోని పస్తాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2002%-%2003 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్నానాటి జ్ఞాపకాలను, మధురానుస్మృతులను గుర్తు చేసుకుంటూ, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం తమకు బోధించిన గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మురళి, శ్రీను, రమేష్, వీరస్వామి, అంజయ్య, నవీన్, కష్ణ, నర్సయ్య, మారయ్య, కర్ణాకర్, రవికుమార్, సతీష్, మావి, యాకలక్ష్మి, రాజేశ్వరి, ధనమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో పోలీస్ కానిస్టేబుల్ మృతి



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 13) గుండెపోటుతో పోలీస్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్ళితే మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన చిత్తలూరి హరీష్(40) ఉద్యోగ రీత్యా హైదరాబాద్ లోని అబ్దుల్లాపూర్ మెట్టు లోని పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నారు దసరా పండుగకు భార్య పిల్లలతో కలిసి స్వగ్రామానికి వచ్చాడు.పండగ రోజు కుటుంబ సభ్యులతో మిత్రులతో కలిసి సంతోషంగా గడిపారు. ఆదివారం ఉదయం అకస్మాత్తుగా గుండె దగ్గర నోపీవస్తుంది అని చెప్పాడు. మిత్రుడు జనకి రాములు హాస్పిటల్ కి తుంగతుర్తికి తీసుకొని వెళ్ళే సమయంలోనే మార్గం మధ్యలోనే చనిపోయాడు.మృతుడికి భార్య ఇద్దరు కుమారులున్నారు. దీనితో పసునూరు గ్రామంలో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి .

# తుర్పుగూడెం లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

## 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 13:వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోట 7వ తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం చదువు పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరి కొంత మంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. తుర్పుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం తుర్పుగూడెం పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది. ఇకనుండి టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో ఈ మధురస్మృతులను సెల్ ఫోన్ లో బంధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, హజారి జగ్గయ్య, పాలవెల్లి వెంకన్న, రవి, పురుషోత్తం, చలపతి రెడ్డి పూర్వ విద్యార్థులైన తోనుకునూరి శ్రీనివాస్, చామకూరి రమేష్, గుండగాని వెంకన్న , గోరోజు ఉపేందర్, గుండగాని శ్రీకాంత్, గుండగాని వేణు, గుండగాని మహేష్, లింగంపల్లి బయన్న, చేపూరి సిద్ధార్థ, రాజు, మనోజు, కొనతం మధు, జలగం ప్రవీణ్, గునిగంటి మురళి, మహిళలు సుమలత, స్వప్న, జ్యోతి,రజిత తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారు 10వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి దర్శించుకున్నారుఅనంతరం విజయదశమి దసరా పండుగ సందర్భంగా శమిపూజ కార్యక్రమంలో పాల్గొని అలైబలై కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి డివిజన్ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో డివిజన్ కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, పెద్దలు, భక్తులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వెంపటిలో పూర్వ విద్యార్థుల.... అపూర్వ కలయిక

- వెంపటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (2007-08) టెన్త్ క్లాస్ విద్యార్థులు
- వెంపటి పాఠశాల విద్యార్థులలో 2007-08 బ్యాచ్ ని మర్చిపోలేము
- 16 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు
- 16 సంవత్సరాల క్రితం జ్ఞాపకాలను నెమరు వేసుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 13 :** మండల పరిధిలోని వెంపటి గ్రామా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకున్న 2007-08 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. నాటి విద్యాబోధన తోనే నీటి ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువర్యులను కొనియాడారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 16సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వమని ఉపాధ్యాయులు అన్నారు. నేటితో అంతం కాకుండా పతినిత్యం ఈ స్నేహం పూర్వ సమ్మేళనం పతినిత్యం ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మోతే శ్రీనివాస్, మాధవరావు, ఆకారపు ఉపేందర్, భాస్కర్, కిరణ్ కుమార్, కొండ వెంకన్న, కోరుకొప్పుల సత్తయ్య, గుండగాని కలమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు వారి నూతన గృహప్రవేశానికి ఆదివారం ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరైనారు.మాజీ మంత్రి లొడంగి వెంకటేశ్వర్లు దంపతులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

# ఝూన్సిరెడ్డిని పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ..



**నమస్తే హైదరాబాద్ (దేవర్పుల):** పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కాలుకి గాయమై అపోలో హాస్పటల్ లో చికిత్స పొంది హైద్రాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి నల్ల ఆండాలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలోదేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,దేవరుప్పుల మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రాకతో మురిసిన కొండారెడ్డిపల్లి...

- కొండారెడ్డిపల్లిలో ఘనంగా దసరా సంబరాలు...
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు..
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి.



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి దసరా పండగను ఆయన స్వగ్రామమైన నాగర్కర్నూల్ జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డిపల్లిలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. ఈ సందర్భంగా శనివారం ప్రత్యేక హెలీకాప్టర్లో తన స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి చేరుకున్న ఆయన ముందుగా ఓపెన్టాప్ జీపులో అందరినీ పలకరిస్తూ ఉండగా... రంగురంగుల బతుకమ్మలతో, గజమాలతో,పూలవర్షం కురిపిస్తూ గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఓపెన్టాప్ జీప్ దిగి అందరినీ పలకరిస్తూ ముందుకు కదిలారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హెూదాలో మొట్టమొదటిసారిగా స్వగ్రామానికి రావడంతో గ్రామస్తులు ఆనందోత్సాహాలతో ఉప్పొంగిపోయారు. గ్రామపంచాయతీ కార్యాలయం ముందర ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు రూ.45 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక పశువైద్యశాల, రూ.58 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్, రూ.55 లక్షలతో అత్యాధునికంగా నిర్మించిన యాదయ్య స్మారక గ్రంథాలయ భవనాన్ని, రూ .72లక్షల తో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని,ప్రారంభించారు.

కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేయడంతో పాటు... కొండారెడ్డిపల్లి గ్రామంలో భూగర్భ మురుగు నీటి పైప్లైన్ నిర్మాణం, మురుగునీటి శుద్ధి కేంద్రం, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.18 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలో రూ. 64 లక్షలతో అత్యాధునిక ప్రయాణ ప్రాంగణ నిర్మాణం, ప్రధాన రహదారి మీదుగా విద్యుత్తు దీపాలంకరణ పనులకు, రూ.32 లక్షలతో నిర్మించే చిల్డ్రన్పార్కు, బహిరంగ వ్యాయామశాల నిర్మాణాలకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి శంకుస్థాపనలు చేశారుఅనంతరం గ్రామ పంచాయతీ భవన%శీ% ముందు మామిడి మొక్కను నాటారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయంకు చేరుకున్న ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో పూజారులు స్వాగతం పలకగా... స్వామి వారి దర్శించుకున్నారు.అనంతరం శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దసరా పండగ సందర్భంగా గ్రామశివారులోని జమ్మి చెట్టు దగ్గరికి చేరుకొని జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి హెూదాలో మొదటిసారి దసరా పండగను స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో జరుపుకొనేందుకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వెంట నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, స్థానిక ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రొఫెసర్ సాయిబాబా అంతిమయాత్ర..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, అక్టోబర్ 13: ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, విద్యావేత్త జీఎన్ సాయిబాబా అనారోగ్యంతో శనివారం రాత్రి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నిమ్స్లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సాయిబాబా కోరిక మేరకు గాంధీ ఆసుప్రతికి డెడ్బాడీని.. ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి ఆయన రెండు కళ్లను డొనేట్ చేస్తున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అభిమానుల సందర్శనార్థం రేపు మౌలాలిలోని ఆయన నివాసంలో సాయిబాబా భౌతికకాయం ఉంచనున్నారు.సోమవారం సాయంత్రం 4 గంటలకు గాంధీ ఆస్పత్రికి అప్పగింత నిమ్స్ మార్చురీ నుంచి సాయిబాబా భౌతిక కాయాన్ని అక్టోబర్ 14 ఉదయం 8 గంటలకు కుటుంబ సభ్యులు తీసుకుంటారు. అనంతరం అక్కడి నుంచి 9 గంటలకు గన్ పార్క్ చేరి అక్కడ.. పావుగంట ఉంచుతారు. అక్కడి నుంచి 10 గంటలకు మౌలాలి కమాన్ దగ్గర శ్రీనివాసా హైట్స్ చేరి అక్కడ మధ్యాహ్నం 2 గంటల వరకు ఉంచుతారు. మధ్యాహ్నం 2.30 గంటలకు చివరి ఊరేగింపు బయల్దేరి సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్లోని గాంధీ మెడికల్ కాలేజీకి చేరుకుంటుంది. ఈ మేరకు ప్రొఫెసర్ సాయిబాబాకు చివరి శ్రద్ధాంజలి ఘటించే వారు ఆయా స్థలాల్లో ఎక్కడికైనా రావచ్చని కుటుంబ సభ్యులు, ఉద్యమ సహచరులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో ఓ పేద రైతు కుటుంబంలో జన్మించిన సాయి బాబా.. ఐదేళ్ల వయసులోనే పోలియో సోకి రెండు కాళ్లూ పూర్తిగా దెబ్బతిన్నాయి. స్థానికంగా విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత, అమలాపురంలోని శ్రీ కోనసీమ భానోజీ రామర్స్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. హైదరాబాద్ యూనివర్సిటీ నుండి పీజీ పట్టా పుచ్చుకున్నారు. 2013లో పీహెచ్డీ పూర్తి చేశారు. ఢిల్లీ యూనివర్సిటీ అనుబంధ కాలేజీ రామ్లాల్ ఆనంద్ కాలేజ్లో ఆయన ఇంగ్లిష్ ప్రొఫెసర్గా పని చేశారు. మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో 2014లో సాయిబాబాను పోలీసులు అరెస్టు చేశారు. 2017లో ఆయనకు గడ్చిరోలి సెషన్స్ కోర్టు జీవితఖైదు విధించింది. పదేళ్లపాటు జైలు శిక్ష తర్వాత 2024, మార్చి 5న బాంబే హైకోర్టు సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించింది. దీంతో నాగ్పూర్ జైలు నుంచి విడుదలయ్యారు.

# ఆ లెక్క తేలగానే పంచాయతీ సమరం..




**నమస్తే హైదరాబాద్ :** రెండునెలల తర్వాత ఏ క్షణాన్నయినా టీ-దంగల్. మూడు ప్రధాన పార్టీల మధ్య నయా వెర్షన్తో రసవత్తర పోరు. అవును.. మీరు వింటున్నది నిజమే.. జస్ట్ 60 రోజుల తర్వాత తెలంగాణలో రాజకీయ రణరంగం షురూ కాబోతోంది. లోకల్వార్ కమింగ్సూన్.. మేం రెడీ.. మీరు రెడీనా అంటూ మిగతా పార్టీలకు ఓపెన్ ఛాలెంజ్ విసరబోతోంది రూలింగ్ పార్టీ. తెలంగాణలో సడన్గా ఎన్నికల హీట్ ఎలా మొదలైంది.. దీనికి రూట్ కాజ్ ఏంటి..? అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్లోని ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.. జీవో నంబర్ 18ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాహుల్గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేస్తున్నామని, 60 రోజుల పాటు జరిగే సర్వేతో%ౌ% స్థానిక సంస్థల ఎన్నికలకు ఆటంకం తొలగిపోతుందని క్లారిటీ ఇచ్చారు పొన్నం ప్రభాకర్.. అంటే.. రెండు నెలల తర్వాత పంచాయతీ పోరు తప్పకుండా జరుగుతుందంటూ చెప్పకనే చెప్పారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే%ౌ% తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం. 'రాష్ట్రంలో బీసీల లెక్క తేలాల్సిందే.. వాళ్లకు దక్కాల్సిన వాటా దక్కాల్సిందే' అని ఎన్నికలకు ముందునుంచీ చెబుతూ వస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడ్డాక.. ఆ దిశగా క్రియాత్మకంగా వేసిన అడుగు ఇది. ఫిబ్రవరి 4న క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఆ వెంటనే అసెంబ్లీ ఆమోదించింది. బిహార్లో చేపట్టిన కుల సర్వేను కూడా పరిశీలించింది. కానీ.. సర్వే చెయ్యడానికి సరిపడా యంత్రాంగం తమ వద్ద లేదని బీసీ కమిషన్ వెనక్కు తగ్గడంతో.. ప్రణాళిక విభాగం సపోర్ట్ తీసుకోవాలని సలహా ఇచ్చారు సీఎం రేవంత్రెడ్డి. ఇంటింటికీ తిరిగి 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ఇప్పుడు జీవో 18 జారీ చేసింది ప్రభుత్వం. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కులాల పరంగా లెక్క తేల్చడానికి ఈ సర్వే ఉపయోగపడుతుంది.

విమర్శలతో ప్రభుత్వం క్లారిటీ.. లోకల్బాడీ ఎలక్షన్స్కి సంబంధించి.. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నాన్చుడు ధోరణి అవలంబిస్తోందని ఇటీవల విమర్శలొచ్చాయి. వాటన్నిటినీ కొట్టిపారేస్తూ.. కులగణన తర్వాత ఎన్నికలు జరుగుతాయని హింట్ ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం. రెండునెలల తర్వాత.. ఏ క్షణంలోనైనా స్థానిక సంస్థల ఎన్నికల సమరం మొదలుకావొచ్చని పొన్నం మాటల ద్వారా స్పష్టమైంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..